**Eenadu**

# 'ఐవోటీ'పై ఉద్యోగులకు శిక్షణ

**గుంటూరు, న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సాంకేతిక అంశాల్లో పరిజ్ఞానం పెంపొందేలా శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ చక్రపాణి తెలిపారు. 13 జిల్లాల్లో ఉద్యోగులకు 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ)'పై రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని చెప్పారు. శనివారం గుంటూరు జిల్లాపరిషత్తు సీఈవో ఛాంబర్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్రానికి కేటాయించిన ఐదుగురు ఐఏఎస్ అధికారులు తమ సంస్థలో శిక్షణ పొందుతున్నారని చెప్పారు. రాజధాని అమరావతి ప్రాంతంలో సంస్థ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం 25 ఎకరాలను కేటాయించిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.